కన్నీటి చీకటి

ఒకటి తరవాత ఒకటిగా రెండు పిడుగులు పడినా ఇంకా నేను సజీవంగా ఉన్నానంటే, భావికాలంలో నేనొక మహత్తర కార్యాన్ని నిర్వహించబో తున్నాను అన్న దానికి తార్కాణమేమో!

వినుద మరణించినట్లు తెలిపిన టెలిగ్రాం, నాకు విద్యుదాఘాతమయింది. అచేతనంగా నా శరీరం విజయు మీద పడిఉంది. అది ఆమె అంతిమదశ! శాశ్వతంగా వాడ చెరుకుంది.

ఇంటిగేటు తోసి, లోపలకు ప్రవేశించాను. నా రాక వారికి నిర్గమనమయింది.

ఉజ్జ్వలమైన మాటలు ఉచ్చరిస్తూ, మల్లె మొగ్గలా మిలమిలలాడే వినుద, అచలనంగా మంచం మీద పడిఉంది. అది ఆమె అంతిమదశ! శాశ్వతంగా అందరికీ కనుమరుగు కాబోతూంది. మంచంచుట్టు ముత్తైదువలు ఆవేదనతో అలమటిస్తున్నారు. జల వాహినిగా కారే కన్నీటితో నేలంతా చెమ్మగిల్లింది. హోరున వస్తున్న ఈదురుగాలి వారి కంఠాలకు లయగా ఉంది.

వినుద తల్లి మాణిక్యమ్మగారి ఆవస్థ వర్ణనాతీతం.

పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయములో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధి నిక్షేపములు, లాటరీ, ఆకస్మాత్‌ద్రవ్యలాభము మొదలగు వానిని గురించి స్పష్టముగా మాన వారీగా వ్రాసి రు. 1—25 న.పై. లకు మాత్రము వి.పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగానియెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

పండిట్ దేవదత్ శాస్త్రి, రాజ్‌జ్యోతిషి (A.W.P.) పో. ఆ. బియాస్ (అమృత్‌సర్)

Pt. Dev Dutt Shastri, Raj Jyotishi, (A.W.P.), P.O. BEAS (Amritsar).

ఫ్యాషన్-ప్రియురాలైన ప్రతి యువతికి తెలిసినదేమిటంటే...

ఫినిక్స్ వాయిల్‌లు ఫ్యాషన్‌కి అనుకూలమైనవి. అవి చక్కటి నేత మరియు అత్యంత అందమైన రంగులు గలవి. నాణ్యతకు సాటి లేనివి. మీరూ ఎందుకు ధరించకూడదు?

ఫినిక్స్ మిల్స్

చిల్లర షాప్‌లు:

సికింద్రాబాద్: 9/13 మహాత్మా గాంధీ రోడ్.

బెంగుళూరు: 41 కమ్మర్షియల్ స్ట్రీట్, 357, చిక్‌పేట్.

విజయవాడ: కాశేశ్వరరావు రోడ్, గవర్నర్ పేట.

కన్నీటి చీకటి

ఏవేవో అస్పష్ట ధ్వనులతో పెద్దగా రోదిస్తున్నారు. ఉండి ఉండి బోరున ఏడ్చి నెత్తి బాదుకుంటున్నారు. ఆ వాత్సల్యం అంతటిది. సముదాయించడానికి, వారించడానికి ఎవరితరం కాలేదు.

ఇక బలరామయ్యగారు నోటికి గుడ్డ అడ్డంపెట్టుకొని, మూగగా రోదిస్తున్నారు. మూతబడిపోయిన నేత్రాలలోనుండి కన్నీరు ధారాపాతంగా వర్షిస్తూంది. ఆ ఆవేదన ఎవరి కలాలకు అందనిది.

నేను చాలసేపటివరకు వాకిట్లోనే నిలబడ్డాను. అప్పుడే నన్ను గ్రహించిన బలరామయ్యగారు గబాలున ఎదురుగా వచ్చి కౌగలించుకున్నారు. ఆయన వేదన నా స్పర్శతో బహిర్గతంఅయింది. ముద్దముద్దగా తడిసిన ఆయన లాల్చీ స్పర్శతో నా శరీరంకూడా చెమ్మగిలింది.

"వచ్చావా! వచ్చావా! నాతల్లిని చూడడానికి వచ్చావా!" అని వాపోయారు. నేను సంబాళించుకోలేకపోయాను. ఆయనగారి ప్రతి అక్షరం అనంతమైన ఆవేదనతో తొణికిసలాడింది.

"వస్తావని తెలుసు....నా తల్లిని కడసారిగా కన్నీటితో చూస్తావని తెలుసు...." కళ కోల్పోయిన ఆయన కన్నులలోనుంచి వాత్సల్యం ఉబికింది. వ్యథిత కంఠంతో మళ్లీ, "ఏ పాపం ఎరగని కుటుంబంలో ఎలాటి దైన్యాన్ని సృష్టించావురా భగవంతుడా!" అని నామీద వాలిపోయారు. కాని నానుండి ఎలాటి ఓదార్పు గ్రహించలేకపోయారు. నిస్సహాయుడుగా నిలిచిపోయాను.

వర్షించడానికి సిద్ధమైన ఆకాశంలా ఉంది నా హృదయం. ఆ హృదయంలోనుండి వచ్చేది ఆవేదనతప్ప మరేం కాదు. బలరామయ్యగారిని ఒకచోట కూర్చోబెట్టాను. మళ్లీ ఆయనేమీ మాట్లాడలేదు. అసలీ లోకాన్నుండే అతీతులైనారు.

అక్కడి వాతావరణంతో నా మనస్సు కరిగిపోయింది. హృదయం గర్జించింది. నేత్రాలు వర్షించాయి. కంఠం సన్నని స్వరంతో సన్నాయిలా పలికి అక్కడి నిశ్శబ్దంతో కలిసిపోయింది. వారి కన్నీటితోపాటు నా కన్నీరు. వారి కంఠాలతోపాటు నా కంఠం.

అలా ఎన్ని నిమిషాలు నిర్జీవంగా గడిచిపోయాయో కాని, నేను తిరిగి ఈ లోకంలోనికి వచ్చి, చుట్టూ కలయజూచాను. నా చుట్టూ చాలా మంది మనుష్యులు ఉన్నారు. వారిలో ఎవరినో అన్వేషించాయి నా నేత్రాలు. ఉహూఁ. ఆ అన్వేషణ కందలేదు ఆ వస్తువు. నిజంగా ఆ సమయంలో పార్వతి నాకు కనిపించకపోవడం నాకు శ్రేయస్కరమేమో! మెల్లగా పోయి మూలలో ఉన్న కుర్చీలో దిగజారిపోయాను.

మలుపు తిరగబోతున్నప్పుడు, తను నడిచి వచ్చిన దారి తిరిగి చూచుకోవడం మానవుని నైజం. జీవితంలో కూడా అలా జరగడం సబబు. నా పూర్వపు జీవితం తాలూకు పుటలు రెపరెపలాడాయి.

వ్యక్తికి వ్యక్తి మధ్య స్నేహం చిగురించడం సులభం. అచిరకాలంలోనే ఆ స్నేహం అంకురించడం కూడా సులభమే. అలా కాకుండా అంతర్యాలను అవగతం చేసుకుని, కేవలం బాహిర స్నేహితులు కాకుండా అంతర్యా

మాళిన్యం అంటని మనసు అసత్యం చెప్పదు, దాపరికం ఎరగదు. ఎందుచేతనో కొందరు నిజమని తెలుసుకొన్నా దానిని అంగీకరించరు. ఇష్టం ఉండదు. కనక వైరి మార్గాన్నే అనుసరిస్తారు, పరిణామాలను ఊహించగలిగినా.

లలో నేస్తులుగా ఉంటూంటారు కొందరు. అయితే వారు అరుదు.

నాతో వినుద కాలేజీలో చేరింది. తద్వారా స్నేహం. తరవాత సాన్నిధ్యం. పరస్పరంగా మా ఇరువురి మధ్య ఏ విషయము దాగేదికాదు. ఆమె చేసిన, ఆమెకుతెలిసిన ప్రతి విషయము నాకు చెప్పేది. నానుండి నా ఉద్దేశాలను, నా భావాలను సేకరించేది.

తరుచు సాయంకాలం కాలేజీ విడిచిపెట్టిన తరవాత, వినుదతో కలిసి వాళ్ళింటికి వెళుతూండేవాణ్ణి. వినుద ట్రాన్‌సిస్టర్ రేడియో మేడమీదకు తెచ్చేది. గంటల తరబడి దానికి శ్రోతలమయ్యేవాళ్లం. తరవాత ఆ పాటల ఈ పాటల విమర్శ జరిగేది. ముఖేష్‌కంఠం బాగుంటుందని నేనంటే, కాదు, రఫీ కంఠాన్ని కొట్టేది లేదంటుంది. మొహమ్మద్‌రఫీ అంటే ఆమెకు చాలా అభిమానం. కాదు, కూడదు ముఖేషే మంచిపాటగాడని మొండిగా వాదిస్తూండేవాణ్ణి. వినుదకు కోపంవచ్చి కళ్లు పెద్దవిచేసి, "వాళ్లిద్దరిలో ఎవరూ కారు. మీ ఫ్రెండ్ రమేష్ మంచి పాటగాడు!" అని అనేది. ఆ సందర్భంలో రమేష్ ఆమెకు జ్ఞప్తికిరావడంలో ఆశ్చర్యం లేదు. వినుద మాట్లాడే ప్రతి విషయంలోను అతను ఆసందర్భంగా వస్తూంటాడు. ఆమె ధోరణిని తనవైపు తిప్పుకుని నాలుగు చివాట్లు తిని మరీ వెళుతూంటాడు. వినుద అలాగ అతన్ని తిట్టని రోజు లేదు. ఎప్పుడు ఏదో ఒకవిధంగా పాటరాదని అంటూనే ఉంటుంది. అది నా సమక్షంలో కాబట్టి సరిపోతుంది. అదే అతని ఎదట, అతన్ని ఉద్దేశించి అని ఉన్నట్లయితే, ఏనాడో అతను కాలేజీకి స్వస్తిచెప్పి వెళ్లేవాడు.

రమేష్ మా సహాధ్యాయులలో ఒకడు. చాలా అందంగా, హుందాగాఉండి ఎప్పుడూ అతి చలాకీగా మెలుగుతూండేవాడు. అంతేకాక గాయకుడని కూడా వినికిడి. "ఎంత గాయకుడైనా, ఎంత బాహిరసౌందర్యం ఉన్నా, ఎంత ఆకర్షణశక్తి ఉన్నా లాభంలేదు. సౌజన్యాత్మకమైన మనస్సు ఉండాలి. అదిలేనివాడు అన్నీ నిరర్థకం" అంటుంది వినుద. వినుదకు రమేష్ అంటే ఒక విధమైన దురభిప్రాయం. అతనంటే చీదరించుకుంటుంది. అతని ప్రసక్తి ఎత్తితే పెడబొబ్బలు పెడుతుంది. మళ్లీ అదే ప్రసక్తి ఆమె ఎత్తి ఎన్నోవిధాలుగా ద్వేషిస్తుంది. ఎన్నో విమర్శిస్తుంది. అదే నేను ద్వేషిస్తే ఊరుకోదేమో!

కనిపించే కన్నెపిల్ల లందరిని కళ్లతో పలకరించి, చేష్టలతో కవ్వించి, మాటలతో మోహింపచేయగల మహాపురుషుడట రమేష్. ఆలాటివారిని తను ఒక కంట కనిపెడుతూనే ఉంటుందిట. వారి దుశ్చర్యలను, వాళ్లను అరికట్టడం ఆమె లక్ష్యమట. పెద్ద రూన్సీరాణి పోజుపెట్టి అప్పుడప్పుడు ఉద్ఘాటిస్తూండేది వినుద.

"అలాగే చెయ్యి. ఎవరికి దక్కని ఘనత నీకైనా దక్కుతుంది. అదీకాక మా మగ సోదరులుకూడా బాగుపడతారు" అని చమత్కరించేవాణ్ణి. నిజంగా వినుద అంతసని చేసే ఘనురాలు. ఆమె మొదటి సంవత్సరం చదివేటప్పుడు క్లాస్‌లో మాటమీద మాట వచ్చి కొందరు విద్యార్థులను ఎదిరించి, నానా హంగామా చేసిందట. ఆ నాటినుండి ఆమెకు ఒక టైటిల్ వినియోగించబడింది, మగరాయడని.

మగ లక్షణాలు ఆమెలో లేవుకాని, మగవారిని సైతం ఎదిరించే ధైర్య సాహసాలు ఆమెకు ఉన్నాయి. మగరాయడన్నదానితో నే నేకీభవించను. ఆమె హృదయం స్త్రీ హృదయమే. చాలా సున్నితమైనది. పైన కఠోరంగా శబ్దించినా లోన చాలా సుతారమైనది. ఆమె సాన్నిధ్యంలో, ఆమె స్నేహంలో నేను గ్రహించింది దాదాపు అంతే! ఇక రమేష్. వినుద చెప్పినట్టు అతడు అంత చంచలస్వభావుడు కాదుకాని, కొన్ని దుర్లక్షణాలు అతనిలో ఉన్నాయి. ఆ వయస్సు, ఆ అందచందాలు అతన్ని అలా నడిపిస్తున్నాయి. అతను వినుదను ఎప్పుడూ వెంటాడుతూంటాడట. ఏవేవో రాగాలుతీస్తూ, తన ఉద్దేశాలు వెల్లడిస్తూంటాడట. ఇవేమి వినుద నాతో చెప్పదు. కేవలం ప్రతీతి.

• • •

ఒక రోజు సాయంకాలం నా గదికి వచ్చింది వినుద. నేనేదో వ్రాతలో నిమగ్నుడనై ఉన్నాను. వచ్చీ రావడంతోనే అంది—"నేనొక విషయం అడగవచ్చునా?" అని.

ఆమె వాగ్ధోరణి నాకు ఆశ్చర్యం కలిగించింది.

"నిస్సందేహంగా అడగవచ్చును."

"మీ పురుషులకు ఆంతర్యమన్నది ఉంటుందా?"

"ఉండవచ్చు!"

"ఉంటే అంత చంచలంగా ఎందుకు ప్రవర్తిస్తూంటారు?"

". . . . "

"అంత బాహాటం ఎందుకు?"

"ఎవరి విషయం?"

"అదే, రమేష్... "

నేననుకొన్నది రమేష్ [illegible]

"ఆఁ! ఏం జరిగింది? అతని మనస్తత్త్వం తెలిసిందేగా!"

"నిప్పు నిప్పుతోనే ఆర్పాలి." కింద పెదవి నొక్కి కోపంగా అంది.

"అంటే?"

"ఒక్కసారి బుద్ధిచెప్పాలి!"

మళ్లీ ధోరణి మారింది.

"ఇది ఎన్నోసారి?"

వినుద మళ్లీ మాట్లాడలేదు. ఏదో దీర్ఘాలోచనలో మునిగిపోయింది. బహుశా వారిరువురి సంఘర్షణ నాకు తెలిసిపోయిందని ఆలోచిస్తూందేమో! చేసేదిలేక గోళ్లు గిల్లుకుంటూ కూర్చున్నాను. నిమిషాలు చాలా తేలికగా గడిచిపోయాయి. మళ్లీ ఆమె పెదవుల కదిలిక కోసం ఎదురు చూచాను.

ఎస్. ఎ. అజీజ్ అహమద్

పండిత
డి. గోపాలాచార్యులవారి
ఓ వామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

శ్వాన్ బ్రాండ్
ఫ్రూటాల్
FRUITOL
తెంసం॥లుగా
పుశిద్ధిచెందిన
పానీయం

మొటిమలు
మాయమగును
[illegible]

"నేనంటే మీ ఉద్దేశమేమిటి?" నిట్టూర్చింది.

"అది మీ ఆత్మకే తెలియాలి!" ఇది ఆమె ప్రశ్నకు సరిఅయిన సమాధానమని తోచింది. నిజంగా నాకు ఆమె మీద ఉన్న అభిప్రాయం అనిర్వచనీయమైనది. దాన్ని నిర్వచించగల భారం తిరిగి ఆమెమీదనే వేశాను.

"నన్ను ప్రతివారు ఎందుకలా రాక్షసిలా చూస్తారు? చూసి ఎందుకలా నవ్వుతారు? వారికి కనుమరుగై నంతవరకు వాళ్ల కళ్లు నన్నెందుకలా వెంటాడు తూంటాయి? నాలో ఉన్న, కనిపిస్తున్న విశిష్టతేమిటి? అలా చూడడంలో వారికేమిటి లాభం? వారి ఉద్దేశ మేమిటి?" అంది.

చాలా తీవ్రంగా ధ్వనించాయి ఆ మాటలు. అదీకాక అన్నీ ప్రశ్నలే! వాటి సమాధానాలు విర్ణయించ లేము కాని, ఒకటిమాత్రం చెప్పవచ్చు. ఆమె మాట్లా డిన అక్షరాలలో అసత్యమంటూ లేదు. కాలేజీ విద్యా ర్థులకు ఆమెపట్ల వికృతభావమే! నా కది విడని సమస్య.

"సమాధానం చెప్పలేరా, ప్రభాకర్?" శూన్యంలోకి చూస్తూ అంది. మరి నా సమాధానం కూడా శూన్యమే.

"అవును. మీరేం చెబుతారు? మీరూ పురుషు లేగా!" అంది.

ఆ మాటలలోని అర్థం నాకు కొంత అపార్థంలాగానే తోచింది. మళ్లీ నిశ్శబ్దం ఆవరించింది. అంచలంచ లుగా చాలాసేపటివరకు, నేను కన్నార్పకుండా ఆమె వైపు విచిత్రంగా చూస్తున్నాను. ఆమె వదనం వర్ణ చిత్రమయింది.

"ఏమిటలా చూస్తున్నారు?" బేలగా అంది. నిశ్శబ్దం నిష్క్రమించింది.

"అంతర్యంలో అగ్ని పర్వతాలు రగులుతున్నా వాటి పొగైనా కనిపిస్తుందని!"

పొడిగా నవ్వింది. ఆ నవ్వు చాలా విషపూరితమైన దని, ఆ సందర్భమే చెప్పింది. తరవాత ఆమె ఏమీ మాట్లాడకుండా లేచి వెళ్లిపోయింది. వెళ్లిపోయి నప్పటికీ ఆమె ఆలోచనలు చాలాసేపటివరకు అక్కడే తారట్లాడాయి.

మళ్లీ సాయంత్రం మేము పార్కులో కలుసు కొన్నాము. ఖాళీ బెంచీమీదికి వెళ్లి కూర్చున్నాము. కొంతసేపటికి రమేష్ వచ్చి ముఖావంగా మా ముందు నుంచి వెళ్లి పక్క బెంచీలో కూర్చున్నాడు. వినుద సమక్షంలో నే నెవరితోను మాట్లాడను. అందుకు ఆమె అనిష్టతే కారణం! ఎదటవారి కనుగుణంగా నడవడానికి ప్రయత్నిస్తుంటాను.

"ఈ రోజు కొత్త సినిమా వచ్చింది చూశారా?" సాలోచనగా అంది.

"ఈలోజే రావడమేమిటి? నే చూడడమేమిటి?" ఆమె మతిమరుపు మెత్తగా ఎత్తి పొడిచాను.

"ఆ...! అవును. ఏమిటోనండీ నా మనస్సు నిల కడగా లేదు!" నిజం పలికింది.

"అయితే వెళదామా?" చనువుగా అడిగాను.

సమాధానం ఇవ్వకుండానే కొంతసేపు ఆలోచించింది.

"వెళదామనే ఇంటినుండి బయలుదేరాను."

"అపశకునం ఏమైనా ఎదురయిందా?"

ఆమె నవ్వింది. నేనూ నవ్వాను.

కన్నీటి చీకటి

"మనస్కరించడంలేదు. శంకిత హృదయంతో నే నేపని చెయ్యలేను."

"అడ్డమైన అలవాట్లన్ని ఛేదించటంలో తప్పు లేదు!" ఏదో నోటికి వచ్చింది అనేశాను. ఆపైన ఆమె వెళుతున్నానని లేచి వెళ్లిపోయింది. వినుద ఏ సమయంలోనైనా ఉండి ఉండి లేచిపోతూంటుంది. ప్రతి పని అసంకల్పితంగానే చేస్తూంటుంది.

నే నక్కడే ఉండిపోయాను. పక్కబెంచీమీద ఉన్న రమేష్ ఎప్పుడు మాయమయ్యాడో అంతుపట్టలేదు. వినుద సాన్నిధ్యంలో నాకు కొంత మతిమరుపుగా ఉంటుంది. మరి కొంతసేపటికి రూముకు వచ్చేశాను.

ఆ రాత్రి నిద్రపట్టక షర్టు వేసుకుని బజారుకు బయలుదేరాను. వినుద ఎక్కడినుండో వస్తూ ఎదురయింది. ఆమె వెనక రమేష్ సిగరెట్టు కాలుస్తూ దర్జాగా వస్తున్నాడు. వినుద గబగబా నడిచి వెళ్లడంలో నన్ను గమనించలేదు. ఆ సమయం అలాటిది. పులి వెంట బడ్డ లేడిలా కంగారు పడి వెళ్లిపోయింది. ఆమె ప్రస్తుత పరిస్థితి చూస్తే నాకు జాలివేసింది. పిలిచి రిక్షా ఎక్కించి పంపిద్దామనిపించింది. అయినా ఆమె దగ్గర రిక్షాకు డబ్బులు లేకపోతాయా అని మళ్లీ అని పించింది.

రమేష్ నన్నుచూచి చిరునవ్వు నవ్వాడు. నేను ముఖావంగానే వెళ్లిపోయాను. అప్పుడు అతనిమీద ఆగ్రహం కలిగింది. అతనికి బుద్ధిచెప్పే భారాన్ని నేను స్వీకరించాలనుకున్నాను. అలా చెయ్యాలనుకున్నా, వినుద నాతో ఏకీభవించదు. అతన్ని వారించమనీ, బుద్ధులు చెప్పి కనువిప్పు కలిగించమనీ మాటవరస కైనా చెప్పదు. అందుకు నన్ను నిస్సహాయుడుగా జమకట్టడం కూడా కాదు. మరేమిటో?!

ఆ రాత్రి నిద్రలేక ఆలోచనా వ్యథతో అలిసి పోయాను. మరునాడు ఉదయం వినుద కాలేజీకి గైర్ హాజర్ అయింది. రమేష్ మాత్రం విజయగర్వంతో మెలిగాడు. రమేష్‌కు, నాకు పెద్ద పరిచయం లేదు కాని, ఎదురైనప్పుడు మాట్లాడిస్తూంటాడు.

మధ్యాహ్నం వినుద యథాప్రకారం కాలేజీకి వచ్చింది. సాయంత్రం తిరిగి వెళ్లేటప్పుడు నా రూముకు వచ్చి చాలాసేపటివరకు కూర్చుని వెళ్లింది. లాంఛనప్రాయంగా సంభాషణలు కొనసాగాయి. తరవాత ఆమెవద్ద ఉన్న లైబ్రరీ పుస్తకం నే నడిగితే ఇచ్చి వెళ్లింది.

ఆమె వెళ్లడం, రమేష్ రావడం అయిదు నిమిషాల వ్యవధిలోనే జరిగింది. రమేష్ నా రూమ్‌కు రావడం అదే ప్రథమం. కూర్చుని ఆ మాట ఈ మాట మాట్లాడాడు. వాక్చాతుర్యంలో ఎదటివారిని మైమరి పించగల నేర్పు అతనిలో ఉంది. ప్రతి అక్షరం ఎంతో ఆడంబరంగా పలుకుతాడు. ప్రతి పలుకు హృదయాన్ని స్పందింపజేస్తుంది.

మొదట సెక్స్‌ను గురించి, తరవాత సైన్స్‌ను గురించి నాకు తెలియనివెన్నో విషయాలు విశదీక రించాడు. అతనిమీద నాకున్న పరిచయభావం మరుగు పడి స్నేహభావం చెరిగింది. అతని సమక్షం ఒక మహా పురుషుని సమక్షంలా, ఒక అతీత మానవుని సాన్ని ధ్యంగా భ్రమపడింది నా మనస్సు. చాలాసేపటివరకు ఆ భ్రమాపూరిత సమరంలోనుంచి బయటపడలేక పోయాను. రమేష్ అక్కడున్నంతసేపు వినుదప్రసక్తి ఏమీ తేలేదు కాని ఆమె ఇచ్చిన లైబ్రరీ పుస్తకం తీసుకు వెళ్లాడు. అప్పుడు నా నోరు పెగలలేదు.

వినుద ఇంటికి వెళ్లినప్పుడు, "నవల చదివారా?' అని అడిగింది. దానికి సమాధానంగా తలపంకించాను. ఆ నవలారచయిత మహాకవి బెర్‌నార్డ్ షాని అత్యున్న తంగా పొగిడింది. అతని రచనలమీద తనకున్న అభి రుచులను, తన అభిమానాన్ని క్లుప్తీకరించింది. కవుల కవితా మాధుర్యాన్ని చాలా సూక్ష్మంగా చెప్పింది. అవి నాకు తెలియని విషయాలు కాబట్టి, తల ఆడించడం తప్పలేదు.

మరునాడు వినుద నవలకొరకు వచ్చింది. ఆ నవ లను రమేష్ అంతక్రితమే నాకు ఇచ్చిపోవడం నిజంగా నా అదృష్టమేమో! అంతటితో ఆ పుస్తకం తీసుకుని వెళ్లిపోయినందుకు సంతోషించాను.

• • •

"ప్రభాకర్‌గారూ!" వినుద వాకిట్లోనుండి పిలిచింది.

నేను ఉలిక్కిపడ్డాను. సరిగ్గా తెల్లవారనే లేదు! అప్పుడే వినుద రాక! కళ్లు నులుపుకున్నాను.

"రండి. లోపలకు రండి!" బెడ్‌మీదనుండి లేస్తూ కుర్చీ చూపించాను. వచ్చి కూర్చోలేదు. "మీరిలాంటి వారని నే నెప్పుడూ ఊహించలేదు" అంది చిరుకో పంతో.

"ఏమిటి మీరంటున్నది?" చిరుహాసాన్ని కల్పించి అన్నాను.

"ఈ ఉత్తరం నాకు చేరే సన్నాహంలో మీకు సమ భాగం ఉంది కదూ?"

నేను ఆశ్చర్యపోయి, "ఏమిటదీ!" అని ఆ ఉత్తరం అందుకున్నాను. దానిని గమనించినవి నా నేత్రాలు కావు!

"మై డియర్ వినూ!

'ప్రేమించనివారు పశువులు' అన్నారు ఈ మధ్య ఎవరో! నిజం అంతే.

బాహిర ప్రేమకంటే ఆంతర్య ప్రేమే ఉచిత మైనది. కేవలం పెదవుల ప్రేమకంటె హృదయ ప్రేమే గొప్పది, విలవైనది. నిజమైన ప్రేమను వ్యక్తీకరించలేము, వినూ...

నేను చేసింది అతి సాహసమే. నా జీవితంలో ఇంతటి సాహసానికి తలపడడం ఇదే మొదటిసారి. బహుశా తుదిసారి... నా సుపవిత్ర ప్రేమాభిమానాన్ని, ఈ నిష్కల్మష హృదయంలో దాచలేను. నీకోసం సర్వస్వం

మనం ఒకరికి దత్తంచేసే సంపద మాత్రమే మనకు శాశ్వతంగా మిగిలేది.

—ఎమ్. హెన్రీ

పరిత్యజిస్తాను. ఇంతకంటే ఎక్కువగా వ్రాయలేను. ఇది ఉత్తరం కాదు. నా హృదయ ప్రతిబింబం!

—రమేష్‌బాబు."

నా కోపోద్రేక వ్యక్తీకరణగా ఆ ఉత్తరం నలిపి వెయ్యబడింది. వినుద నలనవద్దని వారించింది. నేను తలెత్తి ఆమె ముఖంలోనికి చూచాను. ఆమె ముఖారవిందం కోపంతో కందగడ్డలా కందిపోయింది. ఆ నల్లటి కనుపాపల్లో కోమలమైన కోపం మిళితమయింది. వాడిపోయిన నల్ల కలువరేకుల్లా, ఆమె కురులు గాలికి తెపరెపలాడుతున్నాయి. నలిగిన ఉత్తరాన్ని తీసుకొని, "ఈ ఉత్తరంలో మీ శోకమేమీ లేదన్నమాట?" అంది.

చాలు. ఇప్పటికైనా నన్ను అర్థం చేసుకుంది.

"లేదు." నిర్భయంగా అన్నాను.

"మరి నా పుస్తకంలో ఈ ఉత్తరం ఎలా వచ్చింది?"

"నిన్న రమేష్ చదవడానికి తీసుకువెళ్లాడు."

"ఆ సంగతి నా కెందుకు చెప్పలేదు?"

దోషిలా తల దించుకున్నాను.

"రాస్కెల్... వాణ్ణి పిలవండి."

ఆ మాటలతో నా దేహం కొరడా దెబ్బలకు గురి అయింది.

"నాలాంటి వాళ్లతోనా వీడి చెలగాటం!" బాంబులా పేలాయి ఆ మాటలు! అప్రయత్నంగానే అడుగులు పడ్డాయి. రమేష్ రూముకు వెళ్లి అతన్ని పిలుచుకు వచ్చాను. వచ్చీ రావడంతోనే, వినుద విరుచుకు పడింది.

"మిస్టర్ రమేష్! మీరు విద్య ఆర్జిస్తూనే బుద్ధి కోల్పోతున్నారు" అంది.

రమేష్ ఆశ్చర్యంతో కనుబొమ్మలు ముడిచాడు. తరవాత సమాధాన కర్తనైన నాపైపు తేరిపారచూశాడు

"ఏమిటీ ఉత్తరం? ఎవరికి మీరు వ్రాసింది?" మళ్లీ అంది.

"నాకేం తెలియదు. నే నెవరికీ వ్రాయలేదు." రమేష్ సూటిగా జవాబిచ్చాడు. అతను లోలోపల భయపడుతూనే ఉన్నాడు.

"సహృదయతతో మాలాటి అబలల స్నేహం స్వీకరించే బదులు, ఇలాటి ఉత్తరాలతో మా హృదయాలను గాయపరచడం మీకు న్యాయమేనా? మాపై చూపే గౌరవం ఇదేనా?" ధోరణి మారింది. గొంతు జీరపోయింది. పొంగే దుఃఖంతో అంది.

"మీరు నన్ను అపపరంగా అపార్థం చేసుకుంటున్నారు." రమేష్ అన్నాడు.

"పైగా ఆ నిమ్నారమెందుకు? ఒకరిని ఒకరు అపార్థం చేసుకోవడం అంత తేలిక కాదు. ఆధారం ఉంది." కొంత కటువుగా అనడానికే ప్రయత్నించింది. కాని మాట్లాడలేకపోయింది. రమేష్ మారుమాట్లాడలేదు. కొన్ని క్షణాల అనంతరం వినుద తన జీరపోయిన కంఠాన్ని సవరించింది.

"మిస్టర్ రమేష్!" ఈసారి దీనంగా అంది.

మేమిరువురము తలెత్తిచూశాము. ఆమె కన్నుల్లో నీళ్లు మెరుపుతీగల్లా మెరుస్తున్నాయి.

"నిత్యం మీరెందుకలా నాపైపు తీక్ష్ణంగా చూస్తుంటారు? నన్నెందుకలా వెంటాడుతూంటారు? నాలో మీరు దేన్ని ఊహించి చూస్తున్నారు? మీ చూపులకు కనిపించేది, మీ భావంలో స్ఫురించేది నా వయస్సు, నా యౌవనమేనా? నా సౌందర్యమేనా? నా పవిత్రత సంగతి ఆలోచించలేరా? నాపట్ల సభ్యత, సంస్కారం చూపించలేరా?"

"వినుదా!" ఏకవచనంతో పిలిచాడు రమేష్.

"పురుషులతో సద్భావంతో అనేక కార్యరంగాలలో సంచరిస్తున్న స్త్రీలపై మీ సానుభూతి ఇంత విషతుల్యమైనదా, రమేష్‌గారూ?"

నేను కేవలం శ్రోతనై మిగిలాను.

"ఆలోచించండి. ఒక అబల మాటలను ఉపేక్షించవద్దు. నేను మిమ్మల్ని ప్రబోధించడంలేదు. ప్రార్థిస్తున్నాను." పైటతో కన్నీరు తుడుచుకుంది. రమేష్ దించిన తల ఎత్తలేదు. బహుశా ఆమె మాటలు మననం చేసుకోవడంలో ఉన్నాడేమో!

కొన్ని నిమిషాల తరవాత వినుద నిష్క్రమించింది. మేమిరువురం ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నాము. తరవాత అతను మారు మాట్లాడకుండా వెళ్లిపోయాడు. ఇక మిగిలింది నేను, వినుద మాటల ప్రతిధ్వని.

బాగా బుద్ధి చెప్పింది. ఇక అతను ఆమె జోలికి పోడు. ప్రేమ, ప్రేమట ప్రేమ! ఎక్కడో పాశ్చాత్య దేశాలలో, అమెరికా రష్యాలలో పుట్టవలసినవాడు.

• • •

"వినూ...!" ఆ కంఠంలో ఆర్తత, దాహం.

"రమేష్!" ఆ కంఠంలో భయపూరిత వ్యథ.

ప్రశాంత సుందర ప్రకృతి! నిర్జన ప్రదేశం! అవి అతని ఆవేశాన్ని, ఆర్తతను ప్రోత్సహించాయి. వణుకుతున్న అతని హస్తాలు ఆమె భుజాలపై జారాయి. ఆమె విశాల నేత్రాలు జలపూరితాలైనాయి. ఆమె అణువణువునా విద్యుచ్ఛక్తి ప్రవహించింది. ఆ మరుక్షణంలోనే ఆ లేత హస్తాలు ఎదట వ్యక్తి చెంపలు మనాయాసంగా గాయపరిచాయి. సంతత వ్యథతో ఆమె కళ్లు మూసుకుపోయాయి. మళ్లీ కళ్లు తెరిచే టప్పటికి ఎదటవ్యక్తి కనుమరుగైనాడు.

ఆ రోజే రమేష్ నా వద్దకు వచ్చాడు. ఏడ్పుతో అతని కళ్లు వాచిపోయాయి. వచ్చీ రావడంతోనే కుర్చీలో కూలబడి ఏదో వ్రాసుకుంటున్నాడు. విషయం పూర్తిగా తెలిసిన నేను ఏమి అడగలేదు. అందుకు అది సమయంకూడా కాదు. జరిగిన సంగతి వినుద అంతక్రితమే చెప్పివెళ్లింది. ఎంతగానో నొచ్చుకుంది. మళ్లీ తన్నుతానే విమర్శించుకుంది. అంతటి శాస్తి జరగవలసిందే అంది. "అప్పుడే అయిందా? ఇంకా ముందుంది" అంది.

వెలుగు నీడలతో నిండిన ఆమె ధోరణి నాకేమి అర్థంకాలేదు. కొంతసేపు ఏడ్చింది. కొంతసేపు దీర్ఘంగా ఆలోచించింది. కొంతసేపు మౌనం వహించి వెళ్లిపోయింది. ఫ్! ఆమె మనస్తత్వం ఎండమావి అయింది నాకు. అయినా వెంబడించడం మానుకోను.

• • •

మళ్లీ పరీక్షలు అయ్యేంతవరకు మేమిద్దరం కలుసుకోలేదు. కలుసుకున్నా ఎంతోసేపు మాట్లాడుకోలేదు. వినుదలో ఏదో మార్పు! నాకు తెలియకుండా, నాకు అర్థంకాకుండా ఉంది. పరీక్షలైన రోజున మేమిరువురం సినిమాకు వెళ్లాం.

మరునాడు రమేష్ స్వస్థలం గుంటూరు వెళ్లుతూంటే, వీడ్కోలు ఇవ్వడానికి అతనితో స్టేషనుకు వెళ్లాను. అనుకోకుండా స్టేషన్‌లో వినుద కనిపించింది. తన స్నేహితురాలు ఎవరో వెళుతూంటే వాలాగే వచ్చిందట. ఆమె వెళ్లిపోయినా అక్కడే తారట్లాడుతూండడం నాకు ఆశ్చర్యంతోపాటు, ఏదో అనుమానం కూడా కలిగించింది.

రమేష్ వెళ్లే ట్రెయిను వచ్చింది. అతను ఎక్కి కూర్చున్నాడు. బండి కదిలేంతవరకు నేను అతనితో మాట్లాడుతూనే ఉన్నాను. వినుద నా పక్కనే ఉంది. నోరుమాత్రం కదపలేదు కాని, పెదవులపై చిరునవ్వు నిలిపింది అక్కడ ఉన్నంత సేపు.

వస్తూంటే దారిలో అడిగాను—"పాస్ అయితే చదువుతారా?" అని. చదవనంది. చదివినదానికి ఫలితం లభించిందట. ఏదో విరక్తిభావంతో అంది.

మరుచటిరోజున మా ఇంటివద్దనుండి వెంటనే రావలసినదిగా ఉత్తరం వచ్చింది. ఇక్కడే ఉండి కొన్ని రోజులపాటు వినుదతో కాలక్షేపం చెయ్యాలనుకున్న నేను ఆరోజే బయలుదేరాను. వినుద నే వెళుతున్న

> **భావాలు ప్రపంచాన్ని అదుపులో ఉంచుతాయి.**
>
> —గార్‌పీల్డ్
>
> • • •
>
> **భావాలు కలిగి ఉండడం పూవులను ఏరడం; ఆలోచించడం ఆ పూలను మాల కట్టడం.**
>
> —ఎమ్. స్వెలిన్

సంగతి విని మౌనంగా ఉండిపోయింది. మా ఊరు వచ్చిన పదిరోజులకు వినుదనుండి ఉత్తరం వచ్చింది.

"ప్రభాకర్‌గారు,

'తనలో అతి కోపం ఉంది' అని ఎవరూ అనుకోరు. 'తనలో దయాదాక్షిణ్యాలు లేవు!' అని ఏ మానవుడు నిర్ధారణ చేసుకోలేడు. ఎవరికోపం వారికి తెలియనిది. అది అనాలోచితంగానే ఎదటి వారిపై విజృంభిస్తూంటుంది. దానిని నిగ్రహించుకోగల శక్తి ఏ కొద్దిమందికో ఉంటుంది. ఆ కోపానికి దాసోహం అంటారు చాలామంది. అలాంటివాళ్లలో నేనొకదాన్ని. నాలో కోపం నాకు తెలియకుండానే పుట్టింది. దాని పెరుగుదలకు ఎన్నో ఎరువులను వినియోగించాను. దాని ప్రభావం నా నరనరాలలో ప్రవహించింది. నన్ను నానా విధాలుగా ఉప్పొంగించింది. పెద్ద ప్రవాహం గుట్టలను, పుట్టలను, మిట్టలను, పల్లాలను సైతం లెక్కచేయక ప్రవహిస్తుంది. నా పని అలాగే అయింది. కాని మళ్లీ యథాస్థానానికి చేరుకోలేకపోయాను. ఒకరిపై కోపం ప్రయోగించాలనుకొన్నా, ఒకర్ని ద్వేషించాలనుకొన్నా నాకు ఎంతో సంతోషం. వారు బాధపడుతూంటే ఎంతో ఆనందిస్తాను. గర్వంతో ఉప్పొంగిపోతాను.

కన్నీటి చీకటి

ప్రభాకర్‌గారూ! నే నెంతమందిని మాటలతో హింసించానో, ఎంతమందిని అకారణంగా ద్వేషించానో, ఎంతమందిపై ఆక్రోశించానో లెక్కలేదు. నా చర్యలకు అర్థంకూడా లేదు. ఈవాడు అన్నీ ఊహిస్తూంటే ఆత్మహత్య నన్ను ఆప్యాయంగా ఆహ్వానిస్తూంది. ప్రభాకర్‌గారూ, నేను చాలా అందంగా ఉంటాను కదూ? ఛ్ఛ!....ఇంత కఠినాత్మకమైన రూపం ఎంత అందంగా సృష్టించాడు ఆ భగవంతుడు! నా రూపాన్ని చూస్తే నాకే ఈర్ష్య కలుగుతూంది. నా రూపం నాకే అసహ్యంగా ఉంది. నా విష్లవభావాలు నన్నే చిత్రవధ చేస్తున్నాయి. ఇక నేను వ్రాయలేను. ఇక ఏదీ నిర్వచించలేను.

మంచికోసం, మానవత్వంకోసం సంపూర్ణ సన్నాహాలు చేస్తూ—

మీ సహృదయురాలు వినుద.''

ఆ ఉత్తరాన్ని చదివిన నా మనస్సు పదే పదే విజయవాడను కలవరించింది. వినుదను చూడాలని నిరంతరంగా తహతహ! మరునాడే బయలుదేరాను. ఎంతో ఆప్యాయతతో ఆహ్వానించింది. వినుద అక్క పార్వతి కూడా వచ్చింది. ఆమె పరిచయంతో, ఆమె స్నేహంతో నా మనస్సు పారవశ్యం చెందింది. ఆ సాన్నిధ్యంలో నా సర్వస్వాన్నే మరిచాను. ఏదో లోకంలో విహరించాను. ఎన్నో విధాలైన భావాలను పోగుచేశాను. అది వెల్లడించాలి! నా పవిత్ర ప్రేమను ఆమెకు అర్పించాలి. కాని, కాని, ఆమె వివాహితురాలు, ఒక ఇంటి గృహిణి! ఒక గృహిణీ స్వరూపిణి! నా హృదయం బద్దలైంది. ఇక అక్కడ ఉంటే నిగ్రహించుకోలేను. ఆ తాపం భరించలేను. ఒక రాత్రికి రాత్రి ఎవరితోను చెప్పకుండా వచ్చేశాను. అక్కడ ఉన్నన్ని రోజులు ఏదో ఉన్మాదంగా గడిచాయి. నా మనస్సు ఎందుకలా పార్వతి మీదకు వెళ్ళిందో అర్థం కాలేదు. ఆమెకు, నాకు ఉన్న బాంధవ్య మేమిటో అంతు పట్టలేదు.

ఒక రోజు రమేష్‌నుండి ఉత్తరం వచ్చింది. అతనికి మద్రాసులో ఉద్యోగం వచ్చిందట. బయలుదేరడం తప్పలేదట. అదృష్టవంతు డనుకొన్నాను. పోతే వినుద నుండి ఉత్తరాలు కరువైనాయి.

ఉద్యోగరీత్యా మద్రాస్ వెళ్ళిన రమేష్ చాలాసార్లు ఉత్తరాల ద్వారా పలకరించాడు. అకస్మాత్తుగా ఒక రోజున మద్రాస్‌నుండి టెలిగ్రాం వచ్చింది. కారు ప్రమాదంలో రమేష్ హఠాన్మరణం! ఆ వార్తతో నా ప్రాణం తేలిపోయింది. చాలాసేపటివరకు నా మెదడు సమ్మె చేసింది. తరవాత కోలుకుని మద్రాసు బయలుదేరాను, రమేష్ మృతదేహాన్ని తిరిగి ఇటువైపు తీసుకు రావడానికని. వెళ్ళేముందు ఆ దుర్వార్త వినుదకు అందించవలసిన బాధ్యత నెరవేర్చాను. మద్రాస్‌నుండి రమేష్ శవాన్ని తీసుకువెళ్ళిపోయినట్టు స్టేషన్‌లో ఒక మిత్రుని ద్వారా తెలిసింది. తిరిగి ఇంటికి వచ్చేశాను. ఆఖరుసారిగా అతని దేహాన్ని చూడడానికి సాహసించలేకపోయాను. నా స్నేహధర్మాన్ని విస్మరించాను. నా కన్నీటిలోనే అతని రూపాన్ని ప్రతిబింబించుకున్నాను, కాదు సృష్టించుకున్నాను. అంతకన్న చేయగలిగింది, చేయవలసింది చెయ్యజారిపోయింది.

ఆ వ్యథాపూరిత భావనలతో, ఆ స్మృతులలోనుంచి మరి విముక్తి లభించనేలేదు! వినుద హఠాన్మరణ వార్త వజ్రాఘాతంకాక మరేమౌతుంది? దెబ్బమీదదెబ్బ! తట్టుకోలేకపోయాను. నా నేత్రాలవంటి ఆత్మీయులు శాశ్వతంగా నిష్క్రమించారు. మిగిలాను ఏకాకిగా కన్నీటి చీకటిలో.

గత ఆలోచనలతో గగుర్పొడిచింది నా శరీరం. నిట్టూర్చింది నా మానసం. ఆ ఇంటిని స్వగృహం చేసుకోవాలని దుఃఖదేవత ఇంకా తన తాపత్రయాన్ని విడవలేదు. ఆ రోదన ధ్వనులు, ఆ పెడబొబ్బలు ఉన్నకొలది బీభత్సాన్ని కలిగిస్తున్నాయి. మెల్లిగా కుర్చీలోంచి లేచి, పక్క గదిలో ప్రవేశించాను. బహుకాల దర్శనానంతరం పార్వతి కనిపించింది. గదిలో కుర్చీలో కూర్చుని, టేబిల్‌మీద తల ఆనించింది.

దగ్గరికివెళ్ళి ''పార్వతీ''అని తల నిమిరాను గోముగా.

చివాలున తల ఎత్తింది. చారికలు కట్టిన ఆ నేత్రాలలో చైతన్యం కరువయింది. ముందు టేబిల్‌మీద ఆమె కన్నీళ్ళు ప్రవహిస్తున్నాయి. తదేకంగా నావైపు చూచింది. తరవాత కూర్చోమని నేత్ర సంజ్ఞచేసింది. కుర్చీ లాక్కుని కూర్చున్నాను. కొన్ని క్షణాలు నిశ్శబ్దంలో కలిసిపోయాయి. మరికొన్ని క్షణాలు ఆమె ఎక్కిళ్ళతో కలిసిపోయాయి.

''ప్రభాకర్‌గారు.''

ఆ పిలుపు గాలిలో కలిసిపోయింది. నేను తలఎత్తి ఆమె నేత్రాలలోకి చూశాను.

''మీరు మా వినుదతో బాగా స్నేహం చేశారు కదూ?''

నాకు చాలా ఆశ్చర్యం వేసింది.

''మీ స్నేహం చాలా బలమయింది కదూ?'' మళ్ళీ ప్రశ్నించింది.

''అవును!''

''దాని ఆత్మహత్యకు కారణ మేమిటంటారు?''

నే నొక్కసారి స్తంభించిపోయాను! ఆమెది ఆత్మహత్య అని అప్పుడే నాకు తెలిసింది. దానికి కారణ మేమిటో తెలిసింది కాదు. ఆ ఆలోచన నా మేధకు అందింది కాదు.

''ఇవి చదవండి'' అని రెండు ఉత్తరాలు నా కందించింది. వాటిలో నేను వ్రాసిన ఉత్తరం ఒకటి.

''వినుదా, మీ విలన్, రమేష్ కారు ప్రమాదంలో హఠాత్తుగా మరణించాడు.— ప్రభాకర్.''

ఉత్తరాన్ని పదే పదే చదివాను. రెండవ ఉత్తరం.

''మా మరిదిగారు మద్రాస్‌లో కారు ప్రమాదం వల్ల మరణించారు. మేము వెంటనే బయలుదేరి వెళుతున్నాము.

కన్నీటితో పార్వతి.''

ఆ మరుక్షణంలోనే కన్నీటితో తడిసిపోయాయి ఆ ఉత్తరాలు! ★

మాతృమూర్తి మమత

ఫోటో—ఆర్. ఉదయభాస్కరరావు (తిరుచిరాపల్లి .14)